VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

4 పేజీలు ఒక అణా రిజిష్టర్డు నెం. A 193

సంపుట 4 * విజయవాడ, గురువారం, జనవరి 12; 1956 * సంచిక; 294

## గ్రీక్ ప్రభుత్వం రద్దు

ఏథెన్స్, జనవరి 10

గ్రీక్ పార్లమెంటు కాలంపూర్తి కావడానికి 10 నెలలముందే, పాల్ రాజు కేరమాంలి ప్రభుత్వాన్ని రద్దుచేస్తూ డిక్రీ జారీచేశాడు.

ఫిబ్రవరి 19 న ఎన్నికలు జరుగుతాయని రాజు చెప్పినట్లు తెలుస్తోంది.

## మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు

మద్రాసు, జనవరి 11

మద్రాసు రాష్ట్రంలో వ్యవసాయ కూలీలకు కనీస వేతనాలు నిర్ణయించే సమస్యను ప్రభుత్వం ఆలోచిస్తున్నదని, ముఖ్యమంత్రి శ్రీ కామరాజనాడార్ నేడు పత్రికా విలేకరులకు చెప్పారు. వ్యవసాయ సంస్కరణలలో ఇది మూడవదికి కాగలదన్నారు.

# పసిఫిక్‌లో అమెరికా అణుబాంబు పరీక్షలకు కిట్లూ నిరసన

## ఇండియాలోని అమెరికా రాయబారికి అసమ్మతిలేఖలు, తంతులుపంపాలని ప్రజాసంస్థలన్నింటికీ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, జనవరి 10

వచ్చే మే మాసంలో పసిఫిక్ మహాసముద్రంలో హైడ్రోజన్ బాంబు ప్రయోగ చర్యలను జరుపుతామని అమెరికా చేసిన ప్రకటనకు తన తీవ్ర నిరసనను తెలుపుతూ అఖిల భారత శాంతిసంఘాధ్యక్షులైన డాక్టర్ సైఫుద్దీన్ కిట్లూ నేడొక ప్రకటన చేశారు.

పసిఫిక్ మహాసముద్రంలో ఇలాంటి ప్రయోగాత్మక చర్యలకు ఆసియాదేశాలన్నీ తమయొక్కతీవ్రనిరసనను వ్యక్తంచేసినప్పటికీ అమెరికా కలబిడుముతో తన కార్యక్రమాన్ని కొనసాగించడం క్షంతవ్యం కాదని ఆయన ఉద్ఘాటించారు.

ఇకనుండి అణుబాంబుల ప్రయోగాత్మకచర్యలను నిషేధించడానికి సోవియట్ యూనియన్ ఆమోదించిందనీ, దానికి ప్రపంచంలోని సమ్యదయులంతా హర్షం వెలిబుచ్చారని ఆయన అన్నారు.

ఆటంబాంబుల నిషేధానికి నెహ్రూ - బుల్గానిన్ ప్రకటన ఆచరణలోకి రావడానికి ప్రథమ చర్యగా ఈ ప్రయోగాత్మక చర్యలను ఆపుదల చేయాలని కోరుతూ శీఘ్రంలో శాంతి కమిటీలు, ఇతర ప్రజాసంస్థలు భారతదేశంలోని అమెరికా రాయబారికి లేఖలూ, తంతులూ పంపాలని డాక్టర్ కిట్లూ విజ్ఞప్తి చేశారు.

ఫిబ్రవరి ఒకటవ తేదీ నుండి 15 వ తేదీ వరకూ అఖిల భారత శాంతి సంఘం అణు ఆయుధ ప్రయోగాత్మక చర్యలను ఆపాలనికోరుతూ "నిరాయుధీకరణ పత్రం" జరుపుతుందని డాక్టర్ కిట్లూ ప్రకటించారు.

వచ్చే మే మాసంలో పసిఫిక్ మహాసముద్రంలో జరుపదలచుకొన్న అణు ఆయుధ ప్రయోగాత్మక చర్యలను ఆపుదల చేయాలని కోరుతూ శీఘ్రంలో శాంతి కమిటీలు, ఇతర ప్రజాసంస్థలు భారతదేశంలోని అమెరికా రాయబారికి లేఖలూ, తంతులూ పంపాలని డాక్టర్ కిట్లూ విజ్ఞప్తి చేశారు.

## సరిహద్దు సమస్యలపై వలుగురు పెద్దల సమాలోచనలు సమాప్తి

### బొంబాయి సమస్యపై తుదిచర్చలకోసం ఢిల్లీకి మహారాష్ట్ర నాయకుల ఆగమనం

న్యూఢిల్లీ, జనవరి 10

రాష్ట్రాల పునర్విభజన సమస్యను నిర్ణయించడంకోసం కాంగ్రెసు కార్యవర్గం నియమించిన నలుగురు పెద్దల ఉపసంఘంవారు నేడు ఆరు గంటలసేపు చర్చలు జరిపి సరిహద్దు సమస్య లన్నింటిమీదా సమాలోచనలను ముగించినట్లు తెలుస్తోంది. ఆ సమస్య లన్నింటిమీదా, బొంబాయి తెలంగాణాల భవిష్యత్తుమీదా వారి అంతిమ నిర్ణయాలను రేపో ఎల్లుండో ప్రకటించగలరనికూడా తెలియవస్తోంది.

ఈ సమావేశానికి ఉపసంఘ సభ్యుడు వాచు ప్రతిపాదించినట్లు తెలుస్తోంది.

అధిష్టానవర్గంవారు విదర్భకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ గోపాలరావ్ ఖేడ్కర్, నాగపూర్ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు ఎం. డి. తుంప్లివార్, మధ్యప్రదేశ్ ఆరోగ్యశాఖమంత్రి శ్రీ ఎం. ఎస్. కన్నమ్‌వార్, ఆర్థికమంత్రి శ్రీ బ్రిజ్‌లాల్ బియానీలను విదర్భ కిరుపుతో మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కేశవరావు జేవ్, సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు అధ్యక్షుడు శ్రీ శంకరరావు దేవ్, బొంబాయి రెవెన్యూశాఖమంత్రి శ్రీ బి. ఎస్. హీరే, పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎన్. వి. గాడ్గిల్‌లను మహారాష్ట్రం తిరుపుతో ఢిల్లీకి రావలసిందిగా ఆహ్వానించారు.

### మహారాష్ట్ర నాయకులకు అధిష్టానవర్గ ఆహ్వానం

బొంబాయిరాష్ట్ర పునర్విభజన సమస్యను గురించి చర్చలు జరపడంకోసం ఢిల్లీకి రావలసిందని కాంగ్రెసు అధిష్టానవర్గంవారు మహారాష్ట్ర, విదర్భ కాంగ్రెసు నాయకులకు ఆహ్వానాలు పంపించారు.

కార్యవర్గంవారి పథకం మేరకు మహారాష్ట్రస్వప్నమేర్పడ్డట్లయితే రాజధాని ముద్దుగు వివిధ సమస్యలను గురించి ముందు మహారాష్ట్ర, విదర్భ నాయకులు తమలో తాము సంప్రదించుకొనవలసివుంటుందని ఉపసంఘ ప్రతినిధి ఒకరు పత్రికలవారితో చెప్పారు.

కాంగ్రెసు కార్యవర్గంవారు గరిష్ఠ బలంతో చేసిన తీర్మానంలో మూడురాష్ట్రాల పథకాన్ని సూచించిన విషయం పాఠకులకు విదితమే. ఆ పథకం ప్రకారం గుజరాత్ రాష్ట్రం, విదర్భతోసహా మహారాష్ట్రం, బొంబాయి నగరం ప్రత్యేకరాష్ట్రంగా ఏర్పడతాయి.

### మూడు రాష్ట్రాల పథకం బాయింపు?

అధిష్టానవర్గం బొంబాయి విషయంలో మూడు రాష్ట్రాల పథకాన్నే భాయింపచేసినట్లు ఈ ఉపసంఘ ప్రతినిధి ప్రకటనకు అర్థంగుని ఇక్కడ రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు.

ప్రస్తుత బొంబాయి నగర రాష్ట్రంగా ఏర్పడి విశాలాంధ్ర తర్వాత మూడేండు రెండు నెలల మెజారిటీతో మహారాష్ట్రంలో చేరవచ్చునని కాంగ్రెసు అధిష్టాన వర్గంవారి లోగడ మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షులకి చేసిన ఇచ్చారు.

మహారాష్ట్రం - ఈమూడురాష్ట్రాల పథకాన్ని అంగీకరిస్తే వారికి ఇంతా ఎక్కువ సౌకర్యాలు కూడా కలిగించవలసిందని అధిష్టానవర్గంవారు చెప్పారు.

ఇది ఇలావుండగా ఇక్కడకు వెళ్లి రాత్రి వచ్చిన మహారాష్ట్ర నాయకులు తమ వాదానికి, అధిష్టానవర్గ వాదానికి ప్రత్యేమార్గంగా ఒక రాజీ బాటకుంటామని ప్రయత్నిస్తున్నట్లు అంటే బొంబాయి కేంద్ర పరిపాలనలో వున్న స్వల్పకాలం తమ రాజధానిని ఇక్కడ పెట్టుకొనడానికి అనుమతిస్తే చాలునని

## కమ్యూనిస్టుపార్టీ గుర్తింపుకు యూనో సంసిద్ధత

### సాయుధ పోరాటాన్ని విరమించే పక్షంలో

రంగూన్, జనవరి 10

కమ్యూనిస్టులు సాయుధ పోరాటాన్ని విరమించి ఆయుధాలను అప్పగించేపక్షంలో వారికి రాజకీయ పక్షంగా పనిచేసుకోడానికి అవకాశాలు కల్పించుతామని బర్మా ప్రధాని యూనూ నేడు పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

ఇతర రాజకీయ పక్షాలమాదిరిగానే కమ్యూనిస్టుపార్టీ పనిచేసుకోడానికి తప్పకుండా అవకాశం కల్పిస్తామని ప్రధాని చెప్పారు. అయితే హింసాత్మక పోరాటాన్ని మాత్రం సహించేదిలేదని చెప్పాయ. కమ్యూనిస్టు సిద్ధాంతాలతో తమకు భేదాభిప్రాయం లేదన్నారు.

రహస్యంగానున్న కమ్యూనిస్టు నాయకులు మంత్రివర్గంలోని సభ్యులకు వ్యక్తిగతంగా శాంతి సూచనలు పంపిన మాట నిజమేనని యూనూ అన్నారు. కమ్యూనిస్టులతో కలిసి మిశ్రమ మంత్రివర్గం ఏర్పరచాలనే ప్రతిపాదనను ప్రస్తావిస్తూ, ఆ విషయంగా కాబినేట్లు యిచ్చే అంశాలు ప్రజలముందు ఆకర్షణీయాన్ని సంపాదించవలసి వుంటుందన్నారు.

కమ్యూనిస్టులు లొంగిపోవడానికి సిద్ధమైన ప్రభుత్వానికి యుద్ధ విరమణ సూచనలు పంపినట్లు ఇటీవల బర్మాలో కొన్ని పత్రికలు ప్రకటించాయి దాన్ని పురస్కరించుకొని విలేఖరులు వేసిన ప్రశ్నలకు జవాబుగా యూనూ పై ప్రకటన చేశారు.

## భారత దేశానికి చైనా సాంస్కృతిక ప్రతినిధి వర్గం పయనం

లండన్, జనవరి 10

చైనాలో చైనా - భారత మిత్ర మండలితరపున ఒక సాంస్కృతిక ప్రతినిధివర్గం నేడు పెకింగ్‌నుండి భారతదేశం బయలుదేరిందని పెకింగ్ రేడియో ప్రకటించింది.

భారతదేశంలోని భారత - చైనా మిత్రమండలివారి ఆహ్వానంపై ఈ ప్రతినిధివర్గం పోతున్నదని పెకింగ్ రేడియో తెలిపింది.

## నూనె గనులను గురించి సోవియట్ నిపుణుల పరిశోధన

అహ్మదాబాద్, జనవరి 10

కైరా జిల్లాలోని కాంబేవద్ద నూనె గనుల విషయమై నలుగురు సోవియట్ నిపుణులు పరిశీలన జరిపారు. అక్కడ ప్రాథమిక పరిశోధనలు జరిపి నూనె నిలవలున్నాయనే నిర్ధారణకు వచ్చిన భారతీయ నిపుణులతో తాము పూర్తిగా ఏకీభవిస్తున్నామని వీరు, ఈ పరిశీలన అంతరం తెలిపారు.

## బొంబాయిభవిష్యత్తు

### పండిత పంత్‌తో మహారాష్ట్ర నాయకుల చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 11

మహారాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ టి. ఆర్. దేవగిరికర్ బొంబాయి రెవెన్యూశాఖమంత్రి శ్రీ బి. యస్ హీరే నేడు హోంశాఖవ్యవహారాల మంత్రి పండితపంత్‌ను కలుసుకొని మాట్లాడారు.

బొంబాయినగర భవిష్యత్తును గురించి వారు ఆయనతో సంప్రతించినట్లు తెలుస్తోంది.

అంతకుముందు శ్రీ దేవగిరికర్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఢేబర్‌ను కలుసుకొని మాట్లాడారు.

## సైప్రస్‌కు అదనపు బ్రిటిష్ సేనలు

లండన్, జనవరి 10

సైప్రస్‌లో సైనిక బలంతోపాటు అదనపు సేనలను సైప్రస్‌కు పంపుతున్నట్లు బ్రిటిష్ యుద్ధశాఖ నేడు ప్రకటించింది. ఈవరకే సైప్రస్‌లో బ్రిటిష్ సేనలు 10 వేల వరకు వున్నాయి. కొత్తగా సేనలను పంపడానికి కారణం చెప్పేందుకు బ్రిటిష్ అధికారులు నిరాకరించారు.

## ప్రథమరాజధానిగా వాంఛ, ద్వితీయరాజధానిగా ఇంగ్లీషు

### 1965 తరువాత కేంద్రంలో వుండాల్సిన పద్ధతిపై మద్రాసు ప్రభుత్వ అభిప్రాయం

మద్రాసు, జనవరి 10

1965 తరువాత కూడా ఇంగ్లీషు భాష భారతదేశంలో రెండో రాజభాషగా వుండాలనీ, న్యాయస్థానాలు, కాలేజీల్లోకూడా అది రెండో స్థాయి భాషగా వుండాలని మద్రాసు ప్రభుత్వం రాజభాషాసమితికి తాను సమర్పించిన మెమొరాండంలో అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

ఇంగ్లీషును రెండు మూడేండ్లలోగల ప్రాధాన్యతను వారివిధంగా వివరించారు (1) మన దేశంలో కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ప్రభుత్వాలకూ ఉమ్మడిగా రోడ్డు. రాజభాషగా వినియోగపడుతున్నది. (2) భారతదేశంలో వివిధజాతీయ భాషల వారందరికీ అది రెండు ఉన్నతవిద్యకు బోధనాభాషగా వుంటున్నది. (3) మనదేశం వివిధ భాషలతో వేదాంతులకు, విద్యావంతులకు మధ్య అది అనధికార భాషగా వినియోగపడుతున్నది.

అయితే భారతదేశంలోని జాతీయ మేధావంతులంతా ఈస్థితి యథాస్థితిలో వుండాలని వాంఛిస్తున్నారు. ఆయితే ఈ వాంఛ త్వరగా ఈడేరడంలేదు ఆచరణలో చాల చిక్కులు వస్తాయి. 1965 తరువాత ఇంగ్లీషును పూర్తిగా తొలగించి దాని స్థానంలో హిందీని ఏకైక రాజభాషగా ఏర్పాటు చేయడం సాధ్యంకాని పని. అయితే 1965 నాటికి హిందీని ప్రధాన రాజభాషగా చేయడానికి మాత్రం వీలవుతుంది. ఈ విధంగా జాతీయవాదులను సంతృప్తి పరచాలి. అయితే 1965 తరువాత ఇంగ్లీషును అధికార వ్యవహారాలకు అవసరమైనంత ఉపయోగించుకోవడానికి అవకాశం వుండాలి. ఇంగ్లీషు రెండో రాదశీ భాషగా వుండాలని, హిందీ మాత్రమే విశ్వవిద్యాలయాలకు బోధనాభాషగా వుండాలని, 1965 తరువాత కేంద్రంలో మొదటి రాజభాషగా హిందీ, రెండో రాజభాషగా ఇంగ్లీషు వుండాలి.

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| మారుతీ | విజయవాడ | శ్యామల | రాజమండ్రి | వెల్‌కం | భీమవరం | సత్యనారాయణ | తెనాలి |
| లక్ష్మీ | గుంటూరు | మినర్వా | విజయనగరం | గోపాలకృష్ణ | ఏలూరు | వెంకటేశ్వర | నెల్లూరు |
| ప్రభాత్ | విశాఖపట్నం | మినర్వా | కాకినాడ | క్రిష్ణకిశోర్ | బాపట్ల | వీక్టరీ | కర్నూలు |

**13 తేదీ నుండి**

| | | | | | |
|---|---|---|---|---|---|
| రఘువీర్ | అనంతపూరు | దీపక్ | హైదరాబాద్ | అజంతా | సికింద్రాబాదు |
| గౌరీశంకర్ | గుడివాడ | | | రాజరాజేశ్వరీ | వరంగల్ |

**14 తేదీ నుండి మ్యాట్నీనీతో ప్రారంభం**

| | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|
| ఆంజనేయ | శ్రీకాకుళం | జయలక్ష్మి | ఒంగోలు | కమలేశ్వర | అమలాపురం | రత్నం | పాలకొల్లు |
| రాయల్ | తణుకు | వేణుగోపాల | పార్వతీపురం | మోహన్ | చీరాల | ప్రభాత్ | తాడేపల్లిగూడెం |

తాత్పర్యములతో గూడిన పాటల పుస్తకములు అమ్మకమునకు సిద్ధముగా నున్నవి

డిస్ట్రిబ్యూటర్లు :—ఆంధ్ర ప్లేటు : నవయుగ ఫిలిమ్స్, విజయవాడ - గుంటూరు

నైజాం : ఆలిండియా ఫిలిం కార్పొరేషన్ లిమిటెడ్, సికింద్రాబాద్.

1956 జనవరి 12 గురువారం
మన్మథనామ సంవత్సర
మార్గశిర బహుళ
అమావాస్య పూర్తి
ఫూ. పా. 8-45

విశాలాంధ్ర

12-1-56 గురువారం

## పాకిస్తాన్ రాజ్యాంగం

పాకిస్తాన్ రాజ్యాంగ మునాయిదా చట్టం ప్రకారం ఇస్లాం మతానికి విరుద్ధమైన శాసనాలేవీ పాకిస్తాన్‌లో చెల్లవు రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ముస్లిం మతానికే చెందినవారై యుండాలి. ఇతరులెవరూ ఆ పదవులకు పోటీకూడ చేయకూడదు.

"దీన్నిబట్టి, పాకిస్తాన్ పాలకులు రాజకీయాల్లో మతాన్ని ప్రవేశపెట్టి, యితర మతస్తుల పౌరసత్వహక్కును కాలరాయ దలచుకున్నారని స్పష్టమవుతూంది. ఆధునిక ప్రపంచంలో నాగరిక ప్రభుత్వాలన్నీ మత ప్రవృత్తిలేని రాజ్యాంగ చట్టాలను తయారుచేసుకొంటూంటే, పాకిస్తాన్ మధ్యయుగాల సాంప్రదాయాన్ని పునరుద్ధరించి మైనారిటీల హక్కుల్ని అపహరించడం బూనడం గర్హ్యనీయం.

ఈ విషయంలో పాకిస్తాన్ పాదుషాలు జిన్నా అభిప్రాయాలను గౌరవించడల చుకోలేదు. పాకిస్తాన్ యేర్పడే ముందు ఆయనిలా అన్నారు:

"మీరు ఏమతానికైనా, కులానికైనా చెందవచ్చు. దానితో రాజ్యానికి పెట్టి సంబంధంలేదు ... మతం వ్యక్తుల సొంత విషయం. అందుచేత కాలక్రమేణా హిందువులు హిందువులుగాను, ముస్లింలు ముస్లింలుగాను ఉండబోరు."

మాటి మాటికీ జిన్నా పేరుతో తమ చర్యలను సమర్థించుకో జూస్తున్న పాకిస్తాన్ పాలకులు, తమకు రుచించని సలహాల నెలా తిరస్కరిస్తారో తెలుసుకోడానికిది చక్కని ఉదాహరణ.

ఉర్దూ, బెంగాలీ భాషలను రాజభాషలుగా గుర్తించడానికి పాకిస్తాన్ రాజ్యాంగచట్టం అంగీకరించినప్పటికీ, ఇరవై సంవత్సరాల తర్వాతగాని యిది అమలు జరగదు. అంతవరకూ ఇంగ్లీషు రాజభాషగా ఉంటుంది. ఇది పాకిస్తాన్ ప్రజల జాతీయ వాంఛను తిరస్కరించడమే కాగలదు.

పశ్చిమ పాకిస్తాన్‌లోని రాష్ట్రాలన్నిటినీ కలిపి ఒకే రాష్ట్రం, ఒకే శాసనసభ, ఒకే మంత్రివర్గం ఉండాలని కొత్త రాజ్యాంగం నిర్దేశించింది. ఈ విధంగా సింధీ, పంజాబీ, బెలూచీ, పుష్తూ ప్రజల జాతీయ వాంఛను అణచిపూనుకొంది. తూర్పు బెంగాల్‌కి తూర్పు పాకిస్తాన్ అని నామకరణం చేసింది. జనాభానుబట్టి కేంద్ర శాసన సభలో తూర్పు పాకిస్తాన్‌కి ఉండవలసిన మెజారిటీ లేకుండాచేసి, ఉభయ పాకిస్తాన్‌లకు సమాన ప్రాతినిధ్యమిచ్చింది. అందుచేత, తూర్పు బెంగాల్ ప్రజల్లో తమ జాతీయ వాంఛలు తృణీకరింపబడుతున్నాయనే అసంతృప్తి వ్యాపించింది.

సమాఖ్య ముఖ్య నియమాలేమంటే, రాష్ట్ర శాసనసభల అధికారాలు ఈ ముసాయిదా చట్టంవల్లపరిమితమవుతున్నాయి. దేశరక్షణ, విదేశ సంబంధాలు, సార్వభౌమాధికారాలు మొదలైన [illegible] శాఖలేగాక, రాష్ట్రాలకుండవలసిన కొన్ని ముఖ్య శాఖలు కూడా కేంద్ర శాసనసభకు ధారాదత్తమవుతున్నాయి. అందువల్ల రాష్ట్ర స్వపరిపాలన పేరుకి మాత్రమే మిగులుతుంది.

ఈవిధంగా ఫ్యూడల్ సాంప్రదాయాలతో, నియంతృత్వ పోకడలతో, పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్నే అపహాస్యం చేస్తున్న పాకిస్తాన్ రాజ్యాంగ చట్టం సహజంగా ప్రజల్లో తీవ్ర అసంతృప్తిని రేకెత్తించింది. పాలకవర్గపార్టీ అయిన యునైటెడ్ ఫ్రంట్‌లో భాగాలుగా ఉన్న కాంగ్రెసు, యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్టీలు రెండూ కేంద్రంనుంచి, రాష్ట్రాల నుంచి నైదొలగుతామని నోటీసులు పంపించాయి. గణతంత్ర దళం మరొకపార్టీ యిదివరకే నైదొలగింది. (రాష్ట్ర) శాసన సభలలో కాంగ్రెసుకి 27 స్థానాలూ, యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్టీకి 13 స్థానాలు, గణతంత్ర దళానికి 11 స్థానాలు ఉన్నాయి. రాజ్యాంగ నిర్మాణ సభలో వాటి స్థానాలు 4, 2, 1) పాకిస్తాన్ పాలకవర్గపార్టీలోనే ఇలా సంక్షోభం ప్రారంభమైందంటే, ముసాయిదా చట్టం ఎంత ప్రజాకంటకమైందో తెలుసుకోవచ్చు.

ఇలాంటి యునైటెడ్ ఫ్రంట్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నుంచి యునైటెడ్ ప్రోగ్రెసివ్ పార్టీ సభ్యులందరూ నిరసన సూచకంగా నిష్క్రమించడం, అదే సమయంలో 1000 మంది విద్యార్థులు కాలేజీల నుంచి బయటికి వచ్చి నల్లజండాలు ప్రదర్శించడం – చూస్తే పాకిస్తాన్ పాలకులు తామనుకున్నంత సులభంగా యీ రాజ్యాంగాన్ని ప్రజలమీద రుద్దలేరని స్పష్టమవుతుంది. రాజ్యాంగ నిర్మాణ సభలో యిది చర్చకు వచ్చి నప్పుడు ప్రభుత్వం తీవ్ర ప్రతిఘటన నెదుర్కోవలసి వస్తుంది.

మనకు పొరుగున ఉన్న పాకిస్తాన్ దేశాన్ని యుద్ధ కూటములలో యిరికించి, అమెరికన్ సామ్రాజ్యవాదుల ఆజ్ఞాను బద్ధులై మెలగుతున్న పాకిస్తాన్ పాలకుల నియంతృత్వ పోకడల నెదుర్కోడానికి ఆ దేశ ప్రజలు చేసే ప్రతి ప్రయత్నం భారత ప్రజల సానుభూతిని పొందగల దనడంలో ఎట్టి సందేహంలేదు.

## సోవియట్ నాయకుల "భారత దర్శనం"

### ఢిల్లీలో ఫిల్మ్ ప్రదర్శన

న్యూఢిల్లీ, జనవరి 10

సోవియట్ నాయకులు బుల్గానిన్, క్రుశ్చేవ్‌ల భారతదేశ పర్యటనపై భారత ప్రభుత్వ ఫిల్మ్ డివిజన్ వారు తయారుచేసిన డాక్యుమెంటరీ వీడియో కొంతమంది ప్రముఖులకు ప్రదర్శించబడింది.

గేవాకలర్‌లో తయారైన ఈచిత్రం పేరు "భారత దర్శనం". ప్రభుత్వం ఇంతవరకు ఇరవైపుచి డాక్యుమెంటరీ తయారు చేయలేదని చూచినవారంటున్నారు. 12 వ తేదీ నుంచి దీన్ని వివిధ పట్టణాల్లో ప్రదర్శిస్తారు.

ఈ ఫిల్మ్ రాకు గంటకట్టి కొంతి తప్పుగా వర్ణిస్తుంది. భూకానంలో ప్రాచీన్ట్, తాజ్‌మహల్, దాచెలార్ పాయడాములు, దక్షిణాదిన టీ, కాఫీ తోటలు, కాశ్మీర్ సుందర దృశ్యాలు, ఐస్టీస్టోపీలు మొదలైనవన్నీ ఈచిత్రంలో చూస్తారు.

నెహ్రూ, బుల్గానిన్, క్రుశ్చేవ్‌ల ఉపన్యాస భాగాలు కూడా పొందు పరచబడ్డాయి. ఫిల్మ్ డివిజన్‌కు చెందిన 14 మంది ఫోటోగ్రాఫర్లు తీసిన చిత్రాలను తీశారు.

---

ఆసియా కమ్యూనిస్టు పార్టీల మహాసభలు జనవరి 16 వ తేదీన ప్రారంభమవుతాయని ముందే ప్రకటించడమైనది. ఈ మహాసభలకు ప్రతినిధులుగా వెళ్ళడానికి వీసాలు పొందడంలో ఆలస్యం జరుగుతూ వుండడంవల్ల ఈ సభలు ఒక వారం రోజులు వాయిదా వేయడమైనది. ఈ సభలు జనవరి 23 వ తేదీన ప్రారంభమవుతాయి.

## కాపిటలిస్టు దేశాలు పరిశీలనకై ఉపసంఘం

### పత్రికా విలేఖరుల సభలో ఢిల్లీరాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 10

ఈనాడు భారత రాజధాని నగరంలో, కామెర్లవ్యాధి తీవ్రతరం నవంబరు 13-17 తేదీలమధ్య నగరంలోనికి కెరసరా చేసే మంచినీరు కలుషితంకావడానికీ సంబంధంవుందా అనే విషయాన్ని విచారించేటందుకై ఒక ఉపసంఘాన్ని నియమించినట్లు ఢిల్లీరాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ యుద్ధవీరసింగ్ నేడు ప్రకటించాడు.

ఈ సంఘానికి అధ్యక్షులు రిజిస్ట్రార్ హెల్త్ సర్వీసెస్ డైరక్టర్ జనరల్ శ్రీ జి. ఎస్. దాను. కేంద్ర ఆరోగ్యమంత్రి శ్రీమతి అమృతకౌర్ నిర్వహించిన పత్రికా విలేఖరుల సభలో శ్రీ యుద్ధవీరసింగ్ ఈ ప్రకటన చేశాడు.

తొమ్మిది వందలు పడకలు వున్న సఫ్దర్‌జంగ్ ఆస్పత్రిలో ఇప్పటికి 1,800 మంది కామెర్ల రోగులు చేరారు. వీరిలో 35 మంది మరణించినట్లు తెలుస్తున్నది.

మెడికల్ రీసెర్చి కౌన్సిల్ కార్యదర్శి శ్రీ సి. జి పండిట్ ఇల్లా అన్నారు:

"ఢిల్లీలో ఇన్ఫెక్షస్ హెపటైటిస్ రోగ విజృంభణకు పూర్వం కూడా ఢిల్లీ, కలకత్తా, గ్వాలియర్ల నుంచి ఈ రోగ వార్తలు వింటూ వచ్చాము. ఉత్తర భారతదేశంలోనే, కొన్ని పల్లెటి ప్రాంతాలనుంచి కూడా ఇటువంటి వార్తలు గడచిన రెండేళ్ళను చాలా విస్తున్నాయి. గర్భిణీ స్త్రీలకిది వస్తే ప్రతికూలం చాల కష్టం. దీనిలో ఇదొక ప్రత్యేక లక్షణం. తల్లికి ఈ జబ్బు వచ్చినప్పుడు పసిబిడ్డకు కూడా ఇది సంక్రమిస్తుంది."

"కామెర్ల రోగం కలిగించే సూక్ష్మ జీవులు కొంతవరకు క్లోరిన్‌ను తట్టుకొని గలవు. అందుచేత కొన్ని నీటిలో అది ప్రవేశించినా ఇన్ఫక్షన్‌లోనే అంటు రోగంగా వ్యాపిస్తుంది."

సూక్ష్మరోగ జీవుల నిర్మూలనకై జోసెఫ్ మెల్నిక్, డాక్టర్ పెర్ల్ అనే అమెరికనులు ఆ సమయంలో వున్నారు. నీటిని హైప్యుక్లోరినేషన్ చేయడంలో వున్నారు. వీరిద్దరూ కలిసి ఢిల్లీ నీటిని పరీక్షించినట్లయితే ఈనూతన్ను జీవులు చచ్చిపోతాయని వారు చెప్పారు.

శ్రీమతి రాజకుమారి అమృతకౌర్ ఇల్లా అన్నారు.

"జనం పెద్దగిపోతున్నారు. నీటి సరఫరా, మురుగు సోరాల్యాలు బాగులేవు. ఆరోగ్యశాఖాధికారులు ఈ స్థితిలో నగరంలో చీటికి మాటికి కంటువ్యాధులు ప్రబలడం లేదంటే ఆశ్చర్యకరమే. వైనా ప్రజాసహకారం తప్పకుండా లభిస్తున్నట్లు కేంద్ర, రాష్ట్ర ఆరోగ్య మంత్రులూ, సమావేశంలో వున్న ఆరోగ్య నిపుణులూ అన్నారు.

ఇతరవరకు నగరంలో 5 పేలుళ్ళకు కారణమైన కొన్ని మురుగు సోరాల్యాలు తిరిగారని, ఢిల్లీ రాష్ట్ర ఆరోగ్యశాఖాధికారి సభలో చెప్పారు.

వారంలో కేటి ఉదయం వరకు 35 మంది కురణించినట్లు తెలుస్తూంది.

మెడికల్ రీసెర్చి కౌన్సిల్ కార్యదర్శి శ్రీ సి. జి పండిట్ ఇల్లా అన్నారు:

"ఢిల్లీలో ఇన్ఫెక్షస్ హెపటైటిస్ రోగ విజృంభణకు పూర్వం కూడా ఢిల్లీ, కలకత్తా, గ్వాలియర్లనుంచి ఈ రోగ వార్తలు వింటూ వచ్చాము. ఉత్తర భారతదేశంలోనే, కొన్ని పల్లెటి ప్రాంతాలనుంచి కూడా ఇటువంటి వార్తలు గడచిన రెండేళ్ళను చాలా విస్తున్నాయి. గర్భిణీ స్త్రీలకిది వస్తే ప్రతికూలం చాల కష్టం. దీనిలో ఇదొక ప్రత్యేక లక్షణం. తల్లికి ఈ జబ్బు వచ్చినప్పుడు పసిబిడ్డకు కూడా ఇది సంక్రమిస్తుంది."

[శ్రీనగర్]

మైసూరులోని తెలుగు మెజారిటీ ప్రాంతాల ప్రజల కోర్కెలను ఒక ప్రత్యేక ఫజిల్ కమిషన్ పరిశీలించుకూర్చి, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో వారంతా ఏకమై మైసూరు రాష్ట్రంలో వుండడానికి ఓటు యిచ్చినట్లు ఫలితాలు వెల్లడించడం ఆంధ్రులకి తీవ్ర నిరాశను కలిగించింది. ఆంధ్రులు ఆశించిన కోర్కెలు ఏమాత్రం నెరవేరలేదు. మళ్ళీ ఒక సమావేశం జరపాల్సిందే!

♦ ♦ ♦

"ద్రాంగ్రెసును అగ్రనాయకులు చేసిన హెచ్చరికలను గౌరవించడమే ఆ ప్రాంతం ప్రజలు చేసిన గొప్ప తప్పిదమైనదని చరిత్ర తీర్మానించుకోవలసిందంది"

[ఆడే సంపాదకీయం]

ఎవరి నమ్మిక వారిది ఆత్మీయులు తమ కోర్కెలను ఎన్నడూ నిరాకరించరని, అవి ఎంత అసంబద్ధమైనవైనా నిరాటంకంగని కొందరి నమ్మిక. అలాంటి అసాధ్యమే డబుల్ ఆధిపత్యం!

♦ ♦ ♦

"ద్రాంగ్రెసు అగ్రనాయకులు చేసిన హెచ్చరికలను గౌరవించడమే ఆ ప్రాంతం ప్రజలు చేసిన గొప్ప తప్పిదమైనదని చరిత్ర తీర్మానించుకోవలసిందంది"

[ఆడే సంపాదకీయం]

ఎవరి నమ్మిక వారిది ఆత్మీయులు తమ కోర్కెలను ఎన్నడూ నిరాకరించరని, అవి ఎంత అసంబద్ధమైనవైనా నిరాటంకంగని కొందరి నమ్మిక. అలాంటి అసాధ్యమే డబుల్ ఆధిపత్యం!

♦ ♦ ♦

"బొంబాయి, కన్నడ మెజారిటీ ప్రాంతాలు కర్ణాటకంలోకి వుండితీరాలి. మైసూరులోని 20 లక్షల మంది తెలుగువారు స్థానిక కన్నడిగులతో కలిసిపోయి, మైసూరులోనే వుండాలని కోరుతున్నారు."

(మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య)

కన్నడ మెజారిటీ ప్రాంతాలు కర్ణాటకలో చేరాలని జోడించబడిగాని, తెలుగు మెజారిటీ ప్రాంతాలను ఆంధ్రకు యివ్వమని రాకరించడం 'మాయింటి కొచ్చినవాడుకు ఏమిస్తావ్; మాయింటి కొచ్చేటపుడు ఏమి తెస్తావ్' అన్నట్లుగా వుంటుంది.

♦ ♦ ♦

"బొంబాయిలోనే వుండాలని కోరుతున్న తెలుగువారిని నిర్బంధ్యం చేస్తే కన్నడిగులు వారిని మోసగించి నట్లవుతుంది."

[శ్రీనగర్]

మైసూరులోని తెలుగు మెజారిటీ ప్రాంతాల ప్రజల కోర్కెలను ఒక ప్రత్యేక ఫజిల్ కమిషన్ పరిశీలించుకూర్చి, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సందర్భంలో వారంతా ఏకమై మైసూరు రాష్ట్రంలో వుండడానికి ఓటు యిచ్చినట్లు ఫలితాలు వెల్లడించడం ఆంధ్రులకి తీవ్ర నిరాశను కలిగించింది. ఆంధ్రులు ఆశించిన కోర్కెలు ఏమాత్రం నెరవేరలేదు. మళ్ళీ ఒక సమావేశం జరపాల్సిందే!

♦ ♦ ♦

"బొంబాయి, కన్నడ మెజారిటీ ప్రాంతాలు కర్ణాటకంలోకి వుండితీరాలి. మైసూరులోని 20 లక్షల మంది తెలుగువారు స్థానిక కన్నడిగులతో కలిసిపోయి, మైసూరులోనే వుండాలని కోరుతున్నారు."

(మైసూరు ముఖ్యమంత్రి శ్రీ కెంగల్ హనుమంతయ్య)

కన్నడ మెజారిటీ ప్రాంతాలు కర్ణాటకలో చేరాలని జోడించబడిగాని, తెలుగు మెజారిటీ ప్రాంతాలను ఆంధ్రకు యివ్వమని రాకరించడం 'మాయింటి కొచ్చినవాడుకు ఏమిస్తావ్; మాయింటి కొచ్చేటపుడు ఏమి తెస్తావ్' అన్నట్లుగా వుంటుంది.

♦ ♦ ♦

"బొంబాయిలోనే వుండాలని కోరుతున్న తెలుగువారిని నిర్బంధ్యం చేస్తే కన్నడిగులు వారిని మోసగించి నట్లవుతుంది."

[శ్రీనగర్]

## తూకాల్లో, కొలతల్లో దశాంశ పద్ధతి

### రాష్ట్రాలతో సంప్రదించిన తర్వాతే అమలు

బొంబాయి, జనవరి 10

తూకాల్లోనూ, కొలతల్లోనూ అంతర్జాతీయంగా అమల్లోవున్న దశాంశ పద్ధతిని భారతదేశంలోకూడా అమలు పరచడంపంచిదని కేడిక్కడ సమావేశమైన ప్రమాణాలను నిర్ణయించే నిపుణుల సంఘం నిర్ణయించింది.

ఈ సమావేశానికి కేంద్ర పరిశ్రమల శాఖామంత్రి శ్రీ నిత్యానంద కనుంగో అధ్యక్షత వహించారు.

సమావేశంలో నిపుణులు ఈ సమస్యపై, 11 పత్రాలను సమర్పించారు.

శ్రీ కనుంగో మాట్లాడుతూ దశాంశ పద్ధతిలో ప్రవేశపెట్టే తూకాలకు, కొలతలకు ఏ పేర్లను ఉపయోగించాలన్న విషయం ఇంకా తేలలేదన్నారు. అంతర్జాతీయంగా వ్యవహారంలో వున్న మెట్రిక్ భారతదేశంలోకూడా వాడాలని తానుఅభిప్రాయపడుతున్నట్లు తెలిపారు. అయితే ఇది ప్రజాసామాన్యానికి యిష్టంవుండదని అటుయిన్నారనీ, చివరికి నిర్ణయించవలసింది సార్లమెంటే నని ఆయన చెప్పారు.

## మాస్కో భారత ప్రదర్శనలోని వస్తువులు

### పోవియట్ కొంటుందని ప్రకటన

న్యూఢిల్లీ, జనవరి 9

ఇటీవల మాస్కోలో ఏర్పాటైన భారత చేతివస్తువుల ప్రదర్శనంలోని వస్తువులన్నింటిని కొనివేయాలని సోవియట్ విదేశ వాణిజ్య సంస్థవారు నిర్ణయించారు.

ఈ ప్రదర్శనం అక్టోబరు 8 నుంచి నవంబరు 27 వరకూ మాస్కోలో కొనసాగింది. 22,000 వస్తువులు అక్కడ ప్రదర్శితమైనాయి. ఈ వస్తువులన్నీ సోవియట్ మ్యూజియంలకు పంచుతారు. ప్రతి మ్యూజియంలోనూ భారతీయ సంస్కృతికి సంబంధించిన శాఖ ఒకటుంది.

ఈ ప్రదర్శనాన్ని 50 రోజులలో 4 లక్షలమంది మాస్కోపౌరులు సందర్శించారు.

## అమెరికన్ విమానాలచే చైనాభూభాగం అతిక్రమణ

### —చైనా ప్రభుత్వం విరసన

హాంకాంగ్, జనవరి 10

అమెరికా విమానాలు ఈశాన్య చైనాపై సోమవారంనాడు బాహాటంగా ఎగిరాయని, నవచైనా వార్తా సంస్థ వేడు వెల్లడించింది. నిన్న ఉదయం రెండు అమెరికన్ సైనిక విమానాలు యాలూనది ప్రాంతంలో చైనా భూభాగాన్ని అతిక్రమించి, ఉత్తరదిశగా ప్రయాణం చేశాయన్నది.

ఈ రెండు అమెరికన్ విమానాలను చైనా విమానాలు తరుమడం ప్రారంభించేసరికి అవి పారిపోయాయని వార్తాసంస్థ తెలిపింది.

"చైనా భూభాగంమీదికి అమెరికా బాహాటంగా తన సైనిక విమానాలను పంపినందుకు ఆ ప్రాంతాల ప్రజలు ఆగ్రహోద్రిక్తులైనారు.

దూరప్రాచ్యంలో ఉద్రిక్తత పెంచడానికి అమెరికా సాగిస్తున్న కవ్వింపు చర్యలలో ఇది మరొకటి అని వారన్నారు" అని నవచైనా వార్తాసంస్థ తెలిపింది.

ఆతర్వాత చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, చైనా సర్వసత్తాకత్వానికి అమెరికా ఈ విధంగా భంగం కలిగించడం తీవ్రమైన సైనిక కవ్వింపుచర్యగా భావిస్తున్నట్లు చెప్పాడు.

"చైనా ప్రభుత్వం ఇందుకు తీవ్ర నిరసన తెలియజేస్తున్నది. ఇలాంటి సంఘటన యిక్కడితో జరగకుండా, అమెరికా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతున్నది" అని ఆయన అన్నారు.

## కాశ్మీర్ ప్రెస్సెస్ ప్రమాదంలో దోషి

### చాంగ్ ముతా దక్షిణ

హాంకాంగ్, జనవరి 11

బాండుంగ్ మహాసభకు చైనా ప్రతినిధులను తీసుకువెడుతూ, దారిలో కూలిపోయిన "కాశ్మీర్ ప్రిన్సెస్" విమానంలో పైలెట్‌బాంబు పెట్టిన వ్యక్తిని అప్పగించడానికి కొమిటాంగ్ నూతన నిరాకరించింది.

## ఇండొనేషియా రాజ్యాంగ ఎన్నికల ఫలితాలు

### మాస్యూమీకి ఎదురీస్తాసం

జకార్తా, జనవరి 10

ఇండొనేషియా రాజ్యాంగ సభకు జరిగిన ఎన్నికల ఫలితాలను కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యకర్తం ప్రకటించింది. ఈ లెక్కల ప్రకారం మొదటి పార్టీకి 8,77,000 ఓట్లు, ముస్లిం పండితులకు 6,808,000 ఓట్లు, కమ్యూనిస్టు పార్టీకి 5,866,000 ఓట్లు, మాస్యూమీకి 5,447,000 ఓట్లు లభించాయి.

జావాలో ఈసారి కమ్యూనిస్టుపార్టీ ఓట్లు పార్లమెంటరీ ఎన్నికలలో వచ్చిన ఓట్లుకన్నా 65,000 హెచ్చాయి. మొదటి పార్టీ ఓట్లు 843,000 హెచ్చాయి. మాస్యూమీకి 66,000 ఓట్లు, ముస్లిం పండితులకు 68,000 ఓట్లు తగ్గాయి.

## ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ విజయానికి అభినందనలు

జకార్తా, జనవరి 9

ఫ్రెంచి ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీ ఘనవిజయాన్ని అభినందిస్తూ ఇండోనేషియా కమ్యూనిస్టు పార్టీ ప్రధాన కార్యదర్శి డి. ఎన్. విదిట్ "మీ విజయం దురాక్రమణపరులైన సామ్రాజ్యవాదుల యుద్ధపన్నాగాలకు విఘాతం కలిగిస్తుంది" అని సందేశం పంపారు.

"ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ విజయం ప్రపంచ శాంతి ప్రజాస్వామ్యశక్తులకు గొప్ప విజయం" అని ఉత్తరదియత్నాం లావ్‌డాంగ్ పార్టీ పత్రిక హాంధాన్ వ్యాఖ్యానించింది. ఇది అమెరికాకు, ఫ్రాన్సులో అమెరికన్ అనుకూల శక్తులకు అపజయమని అన్నది.

ఫ్రెంచి కమ్యూనిస్టుపార్టీ గెలుపు ఫ్రాన్సులో శ్రామిక జనానికి గొప్ప విజయం అని వర్ణిస్తూ పెకింగ్ "ఈవ్‌నింగ్ డెయిలీ"లో ఒక వ్యాసం రాశారు.

## ఆంధ్ర శాసనసభ సమావేశం

### జనవరి 8 న ప్రారంభం

కర్నూలు, జనవరి 11

ఆంధ్ర శాసనసభ జనవరి 28 వ తేదీన సమావేశమవుతుందని కర్నూలులో అధికారపూర్వకంగా ప్రకటించారు.

ఈ శాసనసభ బిల్లు సెలక్టు కమిటీ నివేదికను శాసనసభకు అందజేస్తారని అనుకుంటున్నారు. విజయవాడ, తిరుపతి, విశాఖపట్నం, శ్రీకాకుళంలలో సెలక్టు కమిటీకి సమర్పించిన నివేదికలను పరిశీలించడానికిగాను కమిటీ జనవరి 17 వ తేదీన కర్నూలులో సమావేశమవుతుంది.

## మూఢ నమ్మకంతో నౌకర్లను హింసించిన భూస్వామికి శిక్ష

సేలం, జనవరి 9

మూఢనమ్మకాలతో తన నౌకర్లను హింస పెట్టినందుకు భూస్వామికి ఇక్కడ 10 నెలల కఠిన శిక్ష పడ్డది.

ఇక్కడికి సమీప గ్రామంలో రంగస్వామి గౌండన్ అనే భూస్వామి పొలంలో ఒక గుమ్మడికాయను ఎవరో కొట్టివేశారు. ఆ భూస్వామి తన నౌకర్లను అనుమానించి, వారి బేట్లూ కర్పూరం పెట్టి వెలిగించాడు. వారు నిర్దోషులైతే చేతులు కుండవని, దోషులైతే మండుతాయని ఆతని నమ్మిక తుమ్మకం. పాపం అమాయకులైన నౌకర్లు రూడా అగ్నిపరీక్షగా నమ్మారు.

వాని వాళ్ళ చేతులు కాలి పోయాయి. వారు వెంటనే గ్రామ ముసులు దర్శకరు వెళ్ళి ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దాఖలైంది.

నిందితునికి శిక్షవిధిస్తూ, ఆస్తిపాటు సమన్స్ జడ్జి, భూస్వామి మూఢ నమ్మకంతో ప్రవర్తించాడని, శిక్షపడాలని వీరించలేదని, అందుచేత కొన్ని శిక్ష చాలునని అభిప్రాయం ప్రకటించారు.

## కుక్క నుగూర్చిన ప్రకటనపై విదేశీయులకు ఫిర్యాదు

### ఉత్తర ప్రదేశ్‌లో కొందరు ముస్లిములు చేస్తున్న ఆందోళన అనుచితమని ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ ప్రకటన

లక్నో, జనవరి 10

రెండు లక్నో పత్రికలలో పడిన ఒక ప్రకటన విషయానికి తమ యిష్టం వచ్చినట్లు వికృతరూపం యిచ్చి దేశంలోని విదేశీ రాయబారులకూ, సౌదీ అరేబియా రాజుకూ ముస్లిములకు భారతదేశంలో సరియైన గౌరవం ఇవ్వబడడం లేదంటూ కొందరు ముస్లిములు ఫిర్యాదు చేయడాన్ని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ సంపూర్ణానంద్ నిరసించారు.

ఇటువంటికి ఇరవదేశాల్లో జరిగివుండే ప్రభుత్వం చాల కఠినచర్యలు తీసుకొనివుండేదని ఆయన పత్రికా విలేఖరుల సభలో అన్నాడు.

ఒక వ్యక్తిచేసిన పొరపాటును మరో సముదాయంగాచేసి ఆందోళన జరపడం విచారకరమనీ, అటువంటి ఆందోళనకు పూనుకోవడం ఆ మతం యొక్క ప్రతిష్టకే భంగకరమనీ ఆయనఅన్నారు. ఆ విషయాన్ని మరచిపోతారనీ, సాధారణపరిస్థితులు పీర్పడతాయనీ, దేశాన్ని ఎదుర్కొంటున్న గురుతరబాధ్యతల్ని అందరూ సంయుక్తంగా పరిష్కరించ పూనుకొంటారనీ ఆశిస్తున్నానన్నాడు.

ఆయన ఇంకా ఇల్లా సమాధానం చెప్పారు:

"రక్తపాతాన్ని ప్రోత్సహిస్తూ ఒక ఫుటీనులో ఉపాధ్యాయిని చ్చారని ప్రభుత్వానికి తెలిసినా, ఈ ఆందోళన చేసే వారిమీద ఇంతవరకూ ఎట్టి చర్యా తీసుకోలేదు.

"ఈ ఆందోళనలో ఏరాజకీయపార్టీ ప్రమేయం పెట్టుకోలేదు. ఏ రాజకీయ పార్టీకి చెందిన వ్యక్తీ దీనిలో కలగ జేసుకోలేదు.

"రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలలో ఈ వివాదమైన పాస్టర్ లూ జరిగాయి. సభలూ జరిపారు.

"విదేశ రాయబారులకు ఈ విషయంలో ప్రియాన్యములు పంపడం వీళ్ళ యానికి వచ్చింది.

ద్రోహం అని గాక అనుచితం అని మాత్రమే వీ నిన్నాను.

"ఇటువంటి చర్యలు చేస్తున్నవారి విషయంలో ఏంచెయ్యాలో స్థానికాధికారులే చూస్తారు.

"ఈ విషయంలో అందరూ ఏమీ కొంటున్నారంటే చెప్పడం కష్టం. కానీ యీ సమస్యకు విప్లవకరమైన ఏ విధంగా భావిస్తూనో ఆందోళనకు దిగివుండొచ్చు. కాని నిర్మొగమాటంగా చెప్పాలంటే ఇదీ బుద్ధి ఆందోళనేనా?

"బహిరంగసభలు పెట్టిన ముస్లింలు తమ కోర్కెలేమిటో ఇంతిరకు ప్రభుత్వానికి తెలుపలేదు. ఆ ప్రకటన ఇచ్చిన వానిని అరెస్టుచేసి మత విశ్వాసాలను అవమానపరిచినందుకు 295 సెక్షన్ క్రింద కేసుపెట్టారు ప్రభుత్వం అంతకన్న చేయగలసినదేమిటి?"

ఈనెల 6వ తేదీన తప్పిపోయిన ఒక కుక్క గురించిన ప్రకటన రెండు లక్నో దినపత్రికలలో వచ్చింది. ఆ కుక్కపేరు మహమ్మద్‌ను అని ఇవ్వబడింది. తమ ప్రవక్తపేరు ఒక కుక్కకు పెట్టినందుకు ముస్లింలు కొందరు ఆందోళన ప్రారంభించారు.

## కొత్త దేవాలయాల పునరుద్ధరణ

### ఈ నెలాఖరుకు ఒక కమిటీ నియమించబడుతుందని శ్రీ చంద్రమౌళి ప్రకటన

కర్నూలు, జనవరి 10

ఆంధ్రలో శిథిలదేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం జనవరి ఆఖరుకు ఒక సంఘాన్ని నియమించుతుందని దేవాదాయ మంత్రి శ్రీ చంద్రమౌళిగారు తెలియజేశారు.

దేవాలయాల మరమ్మత్తులకుగాను ప్రభుత్వం ప్రజలదగ్గరను డి విరాళాలు వసూలుచేస్తుంది. ప్రభుత్వంకూడ కొంత విరాళమివ్వవచ్చని చంద్రమౌళిగారు చెప్పారు.

## భారతదేశానికి భౌగోళిక కేంద్రం

జాగ్‌పూర్, జనవరి 10

శాగ్‌పూర్‌లో కొంగా భారతదేశానికిసరైన కేంద్రస్థానం మధ్య పశ్చిమ్‌లోని జబ్బల్‌పూర్ జిల్లాలో సిహోరా సమీపంలోని ఒక గ్రామమని గుర్తించబడింది.

రాష్ట్ర గవర్నర్ డాక్టర్ పట్టాభి సీతారామయ్యగారు ఆస్థలాన్ని ఇంకముందే సందర్శించారు. భారతదేశానికి భౌగోళిక కేంద్రంగా కనుగొనబడిన ఆస్థలంలో కాంక్రీట్ చేయబడిన మండపాన్ని నిర్మించి 1955 నవంబరు 9వ తేదీ సాయంత్రం నాగపూరులోని ఆకాశవాణి కేంద్రం నుండి ప్రసారం చేశారు.

## క్రీడా రంగం

### 5 వ టెస్టులో ఇండియా ఘన విజయం

మద్రాసు, జనవరి 11

ఇండియా-న్యూజీలాండ్ ఐదవ క్రికెట్ టెస్టుమాచ్‌లో ఇండియా రెండు ఇన్నింగ్స్ విజయం సాధించింది. న్యూజీలాండ్ జట్టు రెండవ ఇన్నింగ్స్‌లో కేవలం 219 పరుగులకే అంతా అవుటైపోయారు.

ఇండియా మొదటి ఇన్నింగ్స్‌లో 587 పరుగులుచేయగా, న్యూజీలాండ్ రెండు ఇన్నింగ్స్‌లకు కలిసి 428 పరుగులుమాత్రమే చేసింది. దానితో భారత జట్టు ఇన్నింగ్స్, 109 పరుగులతో ఘన విజయం సాధించింది.

మొత్తం మనదేశంలో జరిగిన ఐదు టెస్టు మాచ్‌లలో రెండింటిలో ఇండియా ఇన్నింగ్స్ విజయాలు సాధించింది. మిగతా మూడు "డ్రా" అయినవి. అందుచేత "రబ్బర్"ని ఇండియాయే గెలుచుకున్నట్లయింది.

## భారతీయ సాంస్కృతిక చరిత్ర పరిశోధన

### టిబెట్ ప్రాచీన సాహిత్యం తోడ్పడగలదని రాహుల్ సాంకృత్యాయన్ వెల్లడి

కాశీ, జనవరి 10

భారతదేశ ప్రాచీన చరిత్రలో ఇంకా మనకు తెలియకుండావున్న కొన్ని ముఖ్యమైన ఘట్టాలను తెలుసుకొనేందుకు ట

# లేఖలు

## పెదనందిపాడు పోస్టు మాష్టరు అక్రమ వసూళ్లు

మహాశయా!

బాపట్ల తాలూకా పెదనందిపాడు పోస్టుమాస్టరు నాపరాజు రాధాకృష్ణ మూర్తిగారు కైతులదగ్గర అక్రమముగా డబ్బు వసూలు చేయుచున్నారు. కైతులు ఎక్సైజు బిళ్ళలకొరకు ఆఫీసుకు వెళ్ళగా రూపాయికి ఒక అణా మాత్రం లంచంగా తీసుకుంటున్నారు. ఈ విషయము మేము పదియంది కలసి అడిగినప్పుడు, యిది అందరిదగ్గర నేను పుచ్చుకుంటేస్తున్నానని చెప్పినారు. ఒకవేళ మానూలు యిచ్చకపోతే బిళ్ళలు లేవని చెప్పుతారు వున్నారు. ఇంతేకాదు. ఇకవరకు 0-8-0 బిళ్ళ రూపాయికి కూడా అమ్మినారని మా ఎదుటనే చెప్పినాడు. మేమేకాదు, సబ్ ఆఫీసులో కూడా ఈరకముగా వసూలు చేస్తున్నారని తెలియజేసినాడు.

ఇంకటితోనైనా యీ పద్ధతి ఆపించాలని వీరిమీద తగుచర్య తీసుకోవాలని పైఅధికారులను నేను కోరుచున్నాను.

ఇట్లు,
లావు అంకమ్మ చౌదరి,
పెదనందిపాడు.

## గుంటూరు రైస్ మిల్ కార్మికుల సత్యాగ్రహం

### పనినుండి తొలగించరాదని

గుంటూరు, జనవరి 10

గుంటూరు రాజరాజేశ్వరి రైస్ అండ్ గ్రౌండ్ నట్ మిల్ యజమాని తన మిల్‌లో ఇరవై సంవత్సరాలుగా పనిచేస్తున్న 22 మంది కార్మికులను పని నుండి తొలగించాడు. అందుకు నిరసన తెలియజేస్తూ, పనినుండి తొలగించబడిన 22 మంది కార్మికులూ వారంరోజుల నుండిసత్యాగ్రహం చేస్తున్నారు.

యజమాని మోసపుమాటలుచెప్పి చందోలు, గుళ్ళపల్లి గ్రామాలనుండి పోటీకార్మికులను తెప్పించాడు, సత్యాగ్రహంచేస్తున్న కార్మికుల విజ్ఞప్తిని మన్నించి, వారు తిరిగి తమ స్థానాలకు వెళ్ళిపోయారు. సత్యాగ్రహం కొనసాగుతున్నది.

# బజారుధరలు

విజయవాడ, జనవరి 11

(మధ్యాహ్నం ×o 1 వరకు)

### బంగారం ధరలు

| | | |
|---|---|---|
| మేలిమి పాట్లా | 95 | 0 0 |
| నూపా | 94 | 0 0 |
| పవరను | 68 | 0 0 |
| కొండి 100 తులములు | 176 | 0 0 |
| 1 తులము | 1 | 12 6 |

### ధాన్య ం ధరలు

| | పాతది | | కొత్తది | |
|---|---|---|---|---|
| 24 సెంబరు | 28 | 0 0 | 19 | 12 0 |
| తగుబన్నాలు | 20 | 0 0 | 17 | 8 0 |
| 12 సెంబరు | 19 | 4 0 | 16 | 8 0 |
| అక్కర్ర్ | 19 | 0 0 | 16 | 4 0 |
| తమలము | 18 | 8 0 | 16 | 4 0 |
| కొబ్బామిడి | 18 | 8 0 | 16 | 4 0 |

### బియ్యం ధరలు

| | | | | |
|---|---|---|---|---|
| 24 సెంబరు | 54 | 0 0 | | |
| తంకబన్నాలు | 46 | 0 0 | | |
| 12 సెంబరు | 44 | 0 0 | 37 | 12 0 |
| అక్కర్ర్ | 43 | 8 0 | 37 | 12 0 |
| తమలము | 42 | 0 0 | 31 | 12 0 |
| కొబ్బామిడి | 42 | 8 0 | | |

### అపరాల ధరలు

| | | | |
|---|---|---|---|
| మినుములు 240 పౌ॥ | | 47 | 12 0 |
| కందులు | 38/- | 42 | 0 0 |
| నల్ల సెనగలు (బొగ్గాలి) | 40/- | 42 | 8 0 |
| పచ్చ సెనగలు ,, | 280 పౌ॥ | 44 | 0 0 |
| పచ్చ సెనగలు (పెట్టవి) | 33/- | 41 | 0 0 |
| సెనగలు (పంజాబు) | | 28 | 8 0 |
| ధనియాలు 90 పౌ॥ | | 33 | 0 0 |
| ఉలవలు | | 30 | 8 0 |
| ఆవుశాలు | | 31 | 0 0 |
| పంచదార (ఉయ్యూరు) | | 83 | 12 0 |
| బెల్లం మణుగు | 8 0 0 | 8 | 12 0 |
| మిర్చి ,, | 14 8 0 | 20 | 0 0 |
| సీరగల్లి ,, | 3 5 0 | 3 | 12 0 |
| వెల్లుల్లి ,, | | 4 | 8 0 |
| చింతపండు ,, | 3 4 0, | 4 | 12 0 |
| కొబ్బరినూనె వడబ్బా | | 24 | 12 0 |
| కేరసెనగపప్పు 177 పౌ॥ | | 45 | 12 0 |
| ,, నూనె మణుగు | | 12 | 8 0 |
| ,, కేక్ 160 పౌ॥ | | 11 | 8 0 |
| ,, ముడిపిండి 160 పౌ॥ | | 14 | 0 0 |
| కొబ్బరికాయలు 1,000 | | | |
| కొత్తది | | 148/- | |
| పసుపు పుట్టి | | 240 | 0 0 |
| సంచులు 100 | | 1'4 | 8 0 |

# భీమా ప్రణాళికలో అవకతవకలు

## కార్మికులకు అపచారం

### డాక్టర్ల అవినీతికి, నిరంకుశత్వానికి గురిఅవుతున్నట్లు ఉపసంఘం విమర్శ

ఢిల్లీ, జనవరి 10

భీమా ప్రణాళికకు తమ జీవితాలనుండి చందాలిచ్చే కార్మికులు వైద్య తదితర సౌకర్యాలు సరిగా పొందడంలేదని, ఈ రంగంలో అవినీతి, నిరంకుశత్వం బలిసిపోయాయని ఇంపుపై దర్యాప్తు జరిపిన ఉపసంఘంవారు తమ నివేదికలో పేర్కొన్నారు.

ఉపసంఘంవారు బొంబాయి, ఢిల్లీ, కాన్పూరు, పంజాబ్ ప్రాంతాలలో దర్యాప్తు జరిపారు. వారు 1955 డిసెంబరు 17 వ తేదీన నివేదిక తయారుచేశారు. భీమా ప్రణాళికకు చందాలిచ్చే కార్మికులు మామూలు ప్రజలకంటే హెచ్చు సౌకర్యాలేవీ అనుభవించడంలేదని అందులో చెప్పారు. నివేదికలో ఈ దిగువ వివరాలున్నాయి.

ఢిల్లీలాంటప్పు మరెక్కడా ఆస్పత్రులలో పడుపుల సంఖ్య పెంచేవిషయమై త్వరత్వరగా చర్యలు తీసుకోలేదు. ప్రత్యేక ఆస్పత్రులు వీలైనంత త్వరలో నిర్మాణంచేసి వడపడానికి కార్మికశాఖ పూనుకోవచ్చు. కాని అలా చేయలేదు.

బొంబాయిలో ప్యాకేజ్ పద్ధతి అమలుచేయబడుతున్నది. అక్కడ 778 మంది అల్లోపతి డాక్టర్లు, 124 మంది ఆయుర్వేద వైద్యాలు, 6 గురు యునానీ ప్రాక్టీషనర్లు జాబితాలో వున్నారు. కాని సగటుమోజుకు నూటికి రెండు, మూడు వంతుల కుష్యవుంది. ఆస్పత్రిలో ప్రత్యేకించిన పడుపుల సంఖ్య చాలా తక్కువగా వుంది. అందుచేత అర్జంటు కేసులు వచ్చినప్పుడు భీమా చేయించుకొన్న కార్మికులను చూచే ఏర్పాటు లేదు. ఆస్పత్రులకు కార్మికుల భవనాలు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆ ఖర్చంతా భరించింది. ఆస్పత్రులకు కాబడిన మందులలో నూటికి యాభైశాతంలు గడ్డకుయిచేయడం లేదు. ప్రమాదకరమైన కేసులు వున్నా, డాక్టర్లు కార్మికుల ఇండ్లకు వెళ్ళడం లేదని తెలియవచ్చింది. అత్యవసరమైన కేసులు వచ్చినప్పుడు చూడటానికై ఇరవై నాలుగు గంటలూ రెండు ఆస్పత్రులు తెరచి వుంచారు. అయినప్పటికి సైవిధంగా జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

### ఆస్పత్రులలో ప్రధాన పరికరాల కొరత

ఆస్పత్రులలో ప్రధాన పరికరాలు వుండటంలేదు. ఎక్కడ చూచినా డాక్టర్లు కొరకరాని వున్నారు. ఎవరైనా సెలవుపెడితే, మరొకరు ఆతని స్థానంలో పనిచేసే ఏర్పాట్లులేవు. చాలమంది కాంపౌండర్లు అయోగ్యులు, లేదా సగం శిక్షణ పొందినవారు. రెండు ఆస్పత్రులలో ఇరవైనాలుగు గంటలూ పనిచేస్తాయి. మిగిలిన రెండు పండ్రెండుగంటలు పనిచేస్తాయి. "మొబైల్" ఆస్పత్రులకు మంచి పరికరాలే వున్నాయి.

ఢిల్లీ ఆస్పత్రులలో మాత్రం "ఫుల్ ప్రై." పద్ధతి అమలుజరుపుతున్నారు. ఇందులోపం ఏదు ఆస్పత్రులు ఏర్పాటు చేశారు. ఇవికాక "పార్ట్ ప్రై" పద్ధతిపై నడిచే ఆస్పత్రి ఒకటి ఆజాద్ పూర్‌వద్ద ఏర్పాటు చేశారు. ఢిల్లీలో మాత్రమే ఆస్పత్రులకు కాళ్ళత భవనాలు వున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఆ ఖర్చంతా భరించింది. ఆస్పత్రులకు కాబడిన మందులలో నూటికి యాభైశాతంలు గడ్డకుయిచేయడం లేదు. ప్రమాదకరమైన కేసులు వున్నా, డాక్టర్లు కార్మికుల ఇండ్లకు వెళ్ళడం లేదని తెలియవచ్చింది. అత్యవసరమైన కేసులు వచ్చినప్పుడు చూడటానికై ఇరవైనాలుగు గంటలూ రెండు ఆస్పత్రులు తెరచి వుంచారు. అయినప్పటికి సైవిధంగా జరుగుతున్నట్లు తెలియవచ్చింది.

### క్షయరోగుల అవస్థ

ఢిల్లీ ఆస్పత్రులలో ప్రజాసామాన్యానికే ప్రవేశం దొరకడం కష్టం. అందుల్లో రాష్ట్ర ప్రభుత్వం భీమాచేయించుకొన్న కార్మికులకు పడుపులు ప్రత్యేకించ లేకుండా వుంది. క్షయ రోగులు ఇర్విన్ ఆస్పత్రికి వెళ్ళి "ఎక్స్‌రే" పరీక్ష చేయించుకోవాలి ప్రత్యేకంగా చేసే ఈ ప్రయాణాలలో ఒకటి, రెండు రోజులు వడిచిపోతాయి. అందుచల్ల కార్మికులు తీవ్ర నష్టపోతున్నారు.

పంజాబులో ప్యాకేజ్ డాక్టర్ల సంఖ్య 117. గడుటు హాజరు నూటికి రెండునుండి మూడువరకులు వుంటుంది. డాక్టర్లు ఇంజక్షన్లకోసం కెమిస్టులకు ఆర్డరు ఇస్తారు. వచ్చిన తరువాత ఆవన్నీ రోగులకు వాడరు. విలువైన మందులు, టానిలెట్లు మున్నగు వాటిలో కొంతభాగం ప్రయివేటు రోగులకు ఊపయోగిస్తున్నారు. లేదా బ్లాక్‌మార్కెట్లులో అమ్ముకొంటున్నారు. డాక్టర్లలో ఇలాంటి అవినీతి ప్రవర్తన వున్నట్లు తెలియవచ్చింది.

అమృతసర్‌లో 20 జనరల్ బెడ్లు, 2 ప్రసూతిబెడ్లు, క్షయ రోగులకు సంబంధించి 10 పడుపులతో ఆస్పత్రి నిర్మించడానికి కార్పొరేషన్ తన ఆమోదం తెలిపింది. కాని అలాంటి ఆస్పత్రి నిర్మించడానికి ఇంతవరకు ప్రాథమిక చర్యలుకూడా తీసుకోలేదు. తవకు భాధ్యతలేవట్లుగా పంజాబు ప్రభుత్వం ప్రవర్తిస్తున్నది.

## జయపూర్‌లో కూడా కామెర్లరోగం

జయపూర్, జనవరి 10

జయపూర్ నవాయ్ మాన్ సింగ్ ఆస్పత్రిలో ఆటబుర్‌ల స్వభావము గల 10 మంది కామెర్ల రోగులను చేర్చుకొన్నాడు. కొద్దిరోజులనుంచీ జయపూర్ మట్టుపక్కల కామ్లా అంటువ్యాధి రోగం కనిపిస్తూవుంది. ఇది ఆయా ప్రాంతాలలో ప్రబలకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి ప్రత్యేకంగా చేసే ఈ ప్రయాణాలలో ఒకటి, రెండు రోజులు వడిచిపోతాయి. అందుచల్ల కార్మికులు తీవ్ర నష్టపోతున్నారు.

పంజాబులో ప్యాకేజ్ డాక్టర్ల సంఖ్య 117. గడుటు హాజరు నూటికి రెండునుండి మూడువరకులు వుంటుంది. డాక్టర్లు ఇంజక్షన్లకోసం కెమిస్టులకు ఆర్డరు ఇస్తారు. వచ్చిన తరువాత ఆవన్నీ రోగులకు వాడరు. విలువైన మందులు, టానిలెట్లు మున్నగు వాటిలో కొంతభాగం ప్రయివేటు రోగులకు ఊపయోగిస్తున్నారు. లేదా బ్లాక్‌మార్కెట్లులో అమ్ముకొంటున్నారు. డాక్టర్లలో ఇలాంటి అవినీతి,

# బొంబాయి మంత్రిక పాతచిచ్చుల తోరణం

## సంయుక్తమహారాష్ట్రను కాదన్నందుకు పూనా సమీపంలో నల్లజెండాల ప్రదర్శనం

పూనా, జనవరి 10

బొంబాయి ప్లానింగ్‌కమ్ హౌసింగ్ మంత్రి శ్రీ ఎస్. ఎం. జోషీ నింబాల్కర్ ఆ ప్రాంతంలో ప్రాథమిక పాఠశాలా భవనానికి శంకుస్థాపన చేయడానికి ప్రారంభోత్సవం చేయడానికి వస్తూ వుండగా, ఇక్కడికి 6 మైళ్ళ దూరంలోవున్న వాద్‌గాస్‌పూర్‌లో 500 మంది ఆయనకు నల్లజండాలతో ఎదురేగి ప్రదర్శనాలు జరిపారు.

సంయుక్త మహారాష్ట్ర కార్యకర్తలు కనిపించాలి - సంయుక్త మహారాష్ట్ర వర్ధిల్లాలి అనివారు నినాదాలు చేశారు.

సంయుక్తమహారాష్ట్రాన్ని ఎంచుకుంటారా ప్రధాని నెహ్రూను ఎంచుకుంటారా అని ఓరిచే కాము ప్రధానినే ఎంచుకోగలమని ఈయన, శ్రీ వై. బి. చవన్, జి. డి. తపసే అనే ఇంతో ఇద్దరు మంత్రులూ ఇటీవల ఒక ప్రకటన చేశారు ఆ ప్రకటనకు నిరసనగా ప్రజాసోషలిస్టు పార్టీవారు ఇప్పుడీ ప్రదర్శనను ఏర్పాటుచేశారు.

మంత్రిగారు పెళ్ళిచాలో పీఠ పాఠశాలప్రారంభోత్సవంలో ఒక తోరణాన్నికూడా కట్టారు.

ఎలాగైతేనేం మంత్రిగారు కొనకు ఆ ప్రాథమిక పాఠశాలా భవనానికి ప్రారంభోత్సవం జరిపారు. ఆ సందర్భంలో ఆయన ప్రసంగిస్తూ తాము ప్రకటన చేసినప్పటు ఇలాంటి ప్రదర్శనలను ఎదుర్కోవలసి వుంటుందన్న విషయం తమకు తెలుసునన్నారు ఏమైనా ఇదిమహారాష్ట్రుల గృహకలహమనీ ఇందులో ఇతరులు జోక్యం చేసుకొనవసిన అవసరంలేదనీ ఆయన అన్నారు.

## బొంబాయిలో పశ్చిమ జర్మనీ ఉపప్రధాని

బొంబాయి, జనవరి 10

పశ్చిమ జర్మనీ ఉపప్రధాని డాక్టర్ ఫ్రాంజ్‌జోసెఫ్ ఈవేళ సాయంత్రం విమానంలో బొంబాయి చేరుకున్నారు.

ఈయన వెంట కొందరు పశ్చిమ జర్మన్ నిపుణులు కూడా వచ్చారు. వీరు భారతదేశంలో పదకొండు రోజులుంటారు.

"భారత మహాప్రధాని నెహ్రూతో చరిత్ర విజయములు చేయారుగారా," అని బ్లూమర్ విమానాశ్రయంలో దిగగానే ప్రసంగిస్తూ అన్నారు.

చాలాకాలంగా భారతదేశాన్ని సుందర్శించాలని అనుకొంటూన్నానని, ఇప్పటికి ఆ కోరిక సఫలమయి నందుకు చాల సంతోషిస్తున్నానని అన్నారు.

"స్వేచ్ఛారక్షణ, పరిపోషణ ఉద్యమానికి భారతదేశం సహాయం చేసి నట్లయితే ప్రపంచాని కంతటికీ మేలు కలుగుతుంది" అని ఆయన అన్నారు.

## గూడ్సుబండికి విప్పు అంటుకొని 9 మంది మరణం

బొంబాయి, జనవరి 10

ఆగ్రా, ఝాన్సీ రైలు మార్గంలో డాబ్రా-సోనగిర్ స్టేషన్లమధ్య నడుస్తున్న ఒక గూడ్సుబండికి నిన్న నిప్పంటుకోవటంతో మంటలుండి కాలిపోయారు. మరో 8 మందికి బొబ్బలు కాలింది. అందులో 5 మంది పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

బ్రేక్‌వాన్ పక్కనేవున్న పెట్రోలు నిప్పు అంటుకొంది. నిప్పంటుకొన్న వ్యక్తు ఆవాగనులో 12 నుండి 14 వ్యాగన్లు కాలిపోయాయి. 6 నుండి 7 ట్రాలీకూలీలూ పున్నారు.

## అమెరికా గోధుమల సహాయ వార్త

### ఢిల్లీ అధికారుల ఖండన

న్యూఢిల్లీ, జనవరి 10

అమెరికావారు లక్షటన్నుల గోధుమలను సహాయం చేస్తామనీ, కానా ఆగోధుమల పంపిణీ విషయంలో తిరు అజమాయిషీ వుండాలని మరకు పెట్టి వందువల్ల ఆ సహాయాన్ని భారతదేశం తిరస్కరించిందనీ వచ్చిన వార్తను ఢిల్లీ అధికారవర్గాలవారు ఖండించారు.

శ్రీత్యాగరాజనగరంలో నిన్న తొలివిమానాన్ని ఓటంలో వెల్లడించినప్పుడూ ఈ వార్త వచ్చింది. ఆ వార్తమీద అధికారవర్గాల వారు వ్యాఖ్యానిస్తూ వరదబాధితులసహాయంకోసం అమెరికా ఇంతకరకు సహాయం చేస్తామన్నది పదిలక్షల టన్నుల గోధుమలూ, పదిలక్షల టన్నుల బియ్యమూ మాత్రమేనని అన్నారు. ఈ మొత్తాన్ని భారత ప్రభుత్వం తమ గిడ్డంగులలోంచి తీసి వరదబాధితులకు అప్పుడే పంచిపెట్టినికూడా నన్నారు. పోతే ఆబియ్యమూ గోధుమలూ అమెరికానుంచి జీరగానే వాటిని ప్రభుత్వగోదాములలో జమకడతామన్నారు. ఇంతకు మించి ఆ మెరికానుంచి ఇంక ఎట్టి సహాయ వాగ్దానమూ రాలేదని వారన్నారు. ఈ సహాయం పంపిణీ విషయంలో ఉభయులకూ అధికారాలూ ఒక ఒప్పందానికి వచ్చారనీ, అంతేకాని పంపిణీమీద తమకు పెత్తనం కావాలని అమెరికావారు కోరలేదనీ వారంటున్నారు.

## హోంమంత్రితో రాజప్రముఖుల భేటీ

### తమ ఆస్తిపాస్తులసమస్యలపై చర్చలు

న్యూఢిల్లీ, జనవరి 10

సౌరాష్ట్ర, పెప్సూ, రాజస్థాన్, మధ్యభారత్ రాజప్రముఖులు శుక్రవారం కేంద్ర హోంమంత్రి పండిట్ పంత్‌ను, ఆయన బసలోనే కలుసుకొని తమ ఆస్తులు, తమ హోదాలుపోవటం గురించి, తమ స్థానమూ మున్నగు విషయాలను గురించి చర్చించారు.

తాము కేవలం పురోగతికి అడ్డు నిలవదలచుకోలేదు కనక తమ భవిష్యత్తును గురించి ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం చేసినా తమకు సమ్మతమేనని సౌరాష్ట్ర రాజప్రముఖ్ శ్రీ జాం సాహెబ్ చెప్పినట్లు తెలుస్తోంది.

రాజప్రముఖులగిరీ రద్దుఅయిపోయిన తర్వాత ప్రస్తుత రాజప్రముఖులలో కొందరిని నూతనరాష్ట్రాలకు గవర్నర్లుగా నియమించగలరని తెలుస్తోంది.

ప్రస్తుతం ఈ రాజప్రముఖులు ఏడుగురున్నారు.

## ఢిల్లీలో కాంగ్రెస్‌వల్ల మరోనలుగురి మరణం

న్యూఢిల్లీ, జనవరి 10

కాంగ్రెస్‌మహాసభల నిన్న సిక్కుడి ఆస్పత్రిలో మరో నలుగురు మరణించారు. దీనితో ఈ రోగం వ్యాపించిన ఘటనుంచీ దీనివల్ల మరణించిన వారిసంఖ్య 31 కి చేరింది ఆంటురోగ స్వభావంగల కాంగ్రెస్ రోగులు 32 మందిని నిన్న ఆస్పత్రిలో చేర్చారు.

# కొత్త పంచాయితీల నిర్మాణం నిలుపుదల

## మునిసిపల్, పాత పంచాయితీల ఎన్నికల తరువాతనే కొత్త పంచాయితీలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

[ విశాలాంధ్ర విలేఖరి ]

కర్నూలు, జనవరి 10

మునిసిపల్ కౌన్సిళ్ళకూ, ప్రస్తుతం ఉన్న పంచాయితీలకూ ఎన్నికలు పూర్తి అయేవరకూ, కొత్త గ్రామపంచాయితీల నిర్మాణాన్ని నిలిపివేశారని ప్రభుత్వ ప్రతినిధి నేడు పత్రికావిలేఖరులకు తెలిపారు.

మునిసిపల్ కౌన్సిళ్ళకు ఎన్నికలు ఏప్రిల్ - మే - జూన్‌లోనూ, పంచాయితీ ఎన్నికలు సెప్టెంబరు ఆఖరునా జరుగుతాయని అయన తెలిపారు.

ఆంధ్రరాష్ట్రంలో 85 మునిసిపాలిటీలు, నుమారు 1100 గ్రామ, పట్టణ పంచాయితీలూ ఉన్నాయి.

పంచాయితీ ఎన్నికల నిర్వహణను గురించి ప్రభుత్వం కొన్నినిబంధనల ముసాయిదాను తయారుచేసిన విషయం పాతకులకు తెలిసినదే పీటివిషయంలో వచ్చిన ఆక్షేపణలను పరిశీలించి, పీటి విషయమై తుది నిర్ణయాన్ని చేస్తారు.

## శ్రీకాకుళం జిల్లా గ్రంథాలయ మహాసభ

చీపురుపల్లి, జనవరి 10

శ్రీకాకుళం జిల్లా ప్రథమ గ్రంథాలయ మహాసభ ఈనెల 8 వ తేదీన చీపురుపల్లిలో శ్రీ పాతూరి నాగభూషణంగారి అధ్యక్షతను జరిగింది. జిల్లాలోని వివిధ గ్రంథాలయాలనుండి 28 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘం నడుపుతున్న గ్రంథాలయ శిక్షణ తరగతులను, పాఠ్య ప్రణాళికలను ప్రభుత్వం గుర్తించాలని, గ్రంథాలయానికి ఇస్తున్న గ్రాంట్లు మొత్తాన్ని ఇతోధికంగా పెంచాలని, ప్రభుత్వంలో గ్రంథాలయ శాఖ ప్రత్యేకంగా నెలకొల్పాలని, గ్రంథాలయాల మధ్య సహకారంతో పరిశో ధనలైన చదువరులకు పుస్తకాలు అందచెయ్యాలని తీర్మానాలు చేశారు.

ఈ సందర్భంలో నే వ్యాస రచన, వక్తృత్వ పోటీలు జరిపారు. ఇందులో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ఇచ్చారు.

జిల్లాసంఘానికి శ్రీ ఎం. జి వి. జె. సత్యనారాయణగారు అధ్యక్షులుగా, శ్రీ వెలుతుంపల్లి పార్వతీశంగారు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. తాలూకాకు ఒక ప్రతినిధి చొప్పున చేర్చుకోడానికి కార్యవర్గానికి అధికారం ఇవ్వబడింది.

## హుజూరాబాద్ తా॥ లో రాజకీయ తరగతులు

### ఈ నెల 26 నుండి 30 వరకు

హుజూరాబాద్, జనవరి 6

కరీంనగర జిల్లా హుజూరాబాద్ తాలూకా ఉప్పలగ్రామంలో ఈ నెల 25 నుండి 30 వ తేదీ వరకు రాజకీయ తరగతులు నడిపేందుకు ఈనెలమొదటి తేదీన ఇచ్చట సమావేశమైన కాలూకా కైతసంఘ కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

ఈ తరగతులు విశాలాంధ్ర స్థాపించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ చేసిన తీర్మానం గానించారు. ఈ సమావేశానికి జిల్లా కైతసంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎ. వెంక. రాజేశ్వరరావుగారు హాజరయ్యారు

## మద్రాసు శాసనసభ

### జనవరి 23 న సమావేశం

మద్రాసు, జనవరి 10

రాష్ట్రపతి పునర్విభజన బిల్లును చర్చించడానికి మద్రాసు శాసనసభ జనవరి 25 న సమావేశం అవుతుంది. ఈ సమావేశం 8 రోజులపాటు మాత్రమే జరుగుతుందనుకొంటున్నారు.

## ఆదోని బ్యాంకు ఉద్యోగుల సమ్మె

### ఆదోని, జనవరి 6

కర్నూలుజిల్లా ఆదోని స్టేట్ బ్యాంకు, సెంట్రల్ బ్యాంకులకు చెందిన ఉద్యోగులు ఈ దినం సమ్మె చేశారు. ఇద్దరు, ముగ్గురు ఉద్యోగులు మాత్రమే బ్యాంకు లావాదేవీలు జరిపారు. సమ్మె శాంతియుతంగా జరిగింది.

# విజయవాడ పోలీసులచే మద్రాసులో దొంగనోట్ల ముఠా అరెస్టు: ఆచ్చయంత్రం వగైరా స్వాధీనం

మద్రాసు, జనవరి 10

కొన్నిలక్షల విలువగల నూరురూపాయల దొంగ నోట్లను అచ్చువేస్తున్న ముఠాను మద్రాసు పోలీసుల సహాయంతో విజయవాడ పోలీసులు పట్టుకొన్నారు.

మద్రాసు నగరంలో శాలువాగుంటోట్ల ఆరవశేషీన జరిగిన ఒక సంఘటనను పురస్కరించుకొని పోలీసులు ఈ విషయంలో ఆచూకీ తీయడం ప్రారంభించారు.

విజయవాడలో దొంగనోట్లను మార్చడానికి ప్రయత్నించిన వారి ఆచేష్టను గూర్చి విజయవాడలో వాకబు చేయగా యీ క్రింది వివరాలు తెలియవచ్చినవి :

జనవరి 6 వ తేదీన అజంతా హోటలుకు వచ్చిన ఒక ఒరపుల వ్యాపారస్తుడు కాఫీ త్రాగి 100 రూపాయల నోటు యిచ్చాడు. హోటలు యజమానికి ఆనోటును చూడగానే అనుమానం వేసి పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. పోలీసులు వ్యాపారస్తుని అరెస్టు చేశారు.

అతడొద్దనున్న రాతి రామాటాక్సీలో సినిమా చూడటానికి వచ్చిన శ్రీ తొండెపు వెంకటేశ్వర్లు అనే వ్యక్తి తనపర్సుపోయిందని అక్కడడ్యూటీలోవున్న పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. పోలీసులు తాము అనుమానించిన వ్యక్తిని అరెస్టు చేసి వెంకటేశ్వర్లు పోగొట్టుకున్న పర్సును పట్టుకున్నారు. ఆపర్సులో ఒక దొంగనందరూపాయల నోటు, ఒక అయిదురూపాయలనోటు, రెండు రూపాయలనోటువుంది. పోలీసులు వందరూపాయల నోటునుచూసి అనుమానించి వెంకటేశ్వర్లును, పర్సు కొట్టినవ్యక్తినకట్టడిచేశారు. వెంకటేశ్వర్లు "విజయవాడ రామానుజ కూటమి"లో పనిచేసే గుమాస్తా.

వెంకటేశ్వర్లు యిచ్చిన సమాచారం మీద పోలీసులు బిమల్ బారభయ్య మార్కెట్లలో ఉపాధ్యాయినిగా పనిచేస్తున్న శ్రీమతి పార్వతమ్మను, ఆమెతోపాటే వుంటున్న మాణిక్యమ్మ అనే మరో ఉపాధ్యాయురాలిని అరెస్టు చేశారు. పార్వతమ్మ కొల్లి కన్నూరు అనే ఆమెకు ఒక సంచిని దాచి పెట్టవలసిందిగా యిచ్చింది. శ్రీమతి కన్నూరు యింటిని పోలీసులు సోదా చేయగా పార్వతమ్మ దాచటానికి యిచ్చిన దొంగనోట్లుట్ట దొరికింది. పార్వతమ్మ ఆన్న పొన్నేరిలో కిమిసిక్ ఏజెంటుగా వున్నట్లున్నాడు. ఆతనికీ, మద్రాసు తిండియూర్ సేటలో వున్న బిస్యూస్టాట్టరీ యజమానికి సంబంధాలున్నాయట. వీరంతా అరెస్టు చేయబడ్డారు.

# పేదల సాగులోవున్న బంజరు భూములు

## రాజకీయబాధితులకు కట్టబెట్టవద్దని ఆంధ్ర గవర్నరుకు మెమొరాండం

నర్సరావుపేట, జనవరి 9

గుంటూరుజిల్లా నర్సరావుపేట తాలూకాకాన్యూనిస్టు కమిటీ కార్యదర్శి శ్రీ కోండ్రగుంట వెంకటేశ్వర్లుగారు ఈ రోజున గుంటూరులో ఆంధ్ర గవర్నరు శ్రీ త్రివేదిగారిని కలుసుకొని కింది వివరాలతోవున్న మెమొరాండమును సమర్పించారు.

1. గత ఆసెంబ్లీ తీర్మానం ప్రకారం బంజరు భూములు ఉచితంగా పేదలకు పంచవల్లు నూడాలి.

2. సాగుదారులైన పేదలను తొలగించి ఆ భూములు రాజకీయ బాధితులకు యివ్వాలనే ప్రభుత్వాలను విరమింప చేయాలి.

3. నర్సారావుపేట తాలూకాలో ప్రాజెక్టు ఏరియా పేరుతో బంజరుభూమి అసలు పట్టాలివ్వడం నిలుపుదలచేయాలి. కనీసం కండిమనల్ పట్టాలైనా ఇచ్చేట్లు చేయాలి.

4. ఇళ్ళస్థలాలకు అర్జీ పెట్టుకొన్న పేదలకు వెంటనే మంజూరు చేసేట్లు అధికారులకు ఉత్తర్వులు పంపాలి.

5. (ఎ) నర్సరావుపేట తాలూకా రాజుపాలెం చెర్వుక్రింద 200 ఎకరాలు బంజరుభూమి వుంది. స్థానిక పేదలు సొసైటీగా యేర్పడి అధికారులకు అనేక మహజర్లు పెట్టుకున్నా యింతవరకు యిచ్చలేదు. వెంటనే ఆ బంజరు భూమిని అక్కడ పేదలకు యిప్పించాలి.

(బి) నర్సరావుపేట తాలూకా ఉప్పలపాడు చెర్వుక్రింద 201 ఎకరాల బంజరు భూమిని పేదలు సాగు చేస్తున్నారు. వారిపై కేసులు పెట్టకుండా చానమంది పెళ్ళి గొట్టారు. నిజంగా అక్కడ ఫారెస్టు లేదు. ఫారెస్టు పేరుతో వున్న ఆ బంజరును వెంటనే విడగొట్టి సాగు చేసుకొనే పేదలకే యిప్పించాలి.

(సి) కూట్లపల్లి వద్ద ఫారెస్టు బంజరువుంది. అందు ర్జి పేదలు దానిని సాగుచేసుకొని జీవిస్తుంటే వారిపై కేసులు పెట్టి జరిమానాలు విధించారు. అక్కడ ఫారెస్టులేదు. ఆ భూమిని విడగొట్టి అక్కడ పేదలకు సాగుకు యిప్పించాలి.

(డి) నర్సరావుపేట తాలూకా వకారికల్లు, చేబ్రగ్, తుంకలగుంట గ్రామాల పరిసరాలలో 2000 ఎకరాలు పైనా ఫారెస్టుభూమి వుంది. అందులో 800 ఎకరాలు మినహా 1200 ఎకరాలు ఫారెస్టునుండి విడగొట్టవచ్చు అని సీఫ్ మార్షల్ తమకు తెలియజేశారని ఇటీవలి పరిణామాలను గురించి చర్చించడానికి ఈ సమావేశాన్ని బొంబాయిమంత్రి శ్రీ హీరే జరిపించారు.

ఈ సమావేశానికి సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు అధ్యక్షుడు శ్రీశంకరరావుదేవ్, మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవగిరికర్, పూర్వ మేటు సభ్యులు శ్రీ ఎస్. వి. గాడ్గిల్, కేంద్ర న్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ పటాస్కర్, బొంబాయి స్వీకరు శ్రీ డి. కె. కుంటే, బొంబాయిమంత్రి శ్రీ చవన్, ఇటీవలనే బొంబాయి మధ్యనిషేధ ఉపమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన డాక్టర్ నరవాడే, మహారాష్ట్రాడా నాయకుడు స్వామీ రామానందతీర్థ, బొంబాయి నాయకుడు శ్రీ డి. ఆర్. ఘుర్‌పురేలు హాజరయ్యారు.

పాయింట్రీ శ్రీ దేవ్, దేవగిరికర్, హీరే, గాడ్గిల్ విమానంమీద ఢిల్లీకి బయలుదేరారు.

విమానం ఎక్కేముందు శ్రీ గాడ్గిల్ పత్రికలవారితో మాట్లాడుతూ 24 గంటలపూర్వం పరిస్థితి ఎలావుందో ఇప్పుడూహించలేమని చెప్పారు. కాంగ్రెసు అధిష్టాన వర్గం వారు తమకు కొత్త ప్రతిపాదనేమీ చేయలేదన్నారో తమకు తెలియదన్నారు.

ఇటీవలి పరిణామాలను గురించి చర్చించడానికి ఈ సమావేశాన్ని బొంబాయిమంత్రి శ్రీ హీరే జరిపించారు.

ఈ సమావేశానికి సంయుక్త మహారాష్ట్ర పరిషత్తు అధ్యక్షుడు శ్రీశంకరరావుదేవ్, మహారాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ దేవగిరికర్, పూర్వ మేటు సభ్యులు శ్రీ ఎస్. వి. గాడ్గిల్, కేంద్ర న్యాయ వ్యవహారాల మంత్రి శ్రీ పటాస్కర్, బొంబాయి స్వీకరు శ్రీ డి. కె. కుంటే, బొంబాయిమంత్రి శ్రీ చవన్, ఇటీవలనే బొంబాయి మధ్యనిషేధ ఉపమంత్రి పదవికి రాజీనామా యిచ్చిన డాక్టర్ నరవాడే, మహారాష్ట్రాడా నాయకుడు స్వామీ రామానందతీర్థ, బొంబాయి నాయకుడు శ్రీ డి. ఆర్. ఘుర్‌పురేలు హాజరయ్యారు.

పాయింట్రీ శ్రీ దేవ్, దేవగిరికర్, హీరే, గాడ్గిల్ విమానంమీద ఢిల్లీకి బయలుదేరారు.

విమానం ఎక్కేముందు శ్రీ గాడ్గిల్ పత్రికలవారితో మాట్లాడుతూ 24 గంటలపూర్వం పరిస్థితి ఎలావుందో ఇప్పుడూహించలేమని చెప్పారు. కాంగ్రెసు అధిష్టాన వర్గం వారు తమకు కొత్త ప్రతిపాదనేమీ చేయలేదన్నారో తమకు తెలియదన్నారు.


## నవ్వులు - పువ్వులు ప జి ల్ప

### గ్యారంటీ బహుమతులు

ఓజిఐ కంట్రోలు బిల్లు ప్రకారము ప్రచురణ మొదలు పబ్లిషరు చేయబడి ఓ.బాయిటయ్ గ్యారంటీ చేయబడినది. పత్రికలో పొందుపరిచినవారు, ఏమెంట్లుగా పనిచేయగోరువారు, యీ దిగువ యడ్రసుకు వ్రాయండి.

పబ్లిషర్ విజయుడు :

నవ్వులు-పువ్వులు, రాజమండ్రి.

బెజవాడ, గుంటూరు, మద్రాసు పిలుపు (బెజవాడ, గుంటూరులకు తేపీల మార్పు గమనించండి)

వైద్యవాచస్పతి కవిరాజ్ పండిట్ దుర్గాదత్తశర్మ ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ఏవత్నకల్ప కనిపెట్టినవారు

ఇండియాలో ముఖ్య నగరాలలో ప్రతి నెల పర్యటించెదరు వారినిదిగువవిధంగా సంప్రదించండి.

బెజవాడ-2: ప్రతినెల 12 వ తేదీ వెల్‌కమ్ హోటల్, సుమతి బిల్డింగ్సు. గాంధీనగర్. ఫోన్ 286

గుంటూరు ప్రతి నెల 13 వ తేదీ ఉదయం శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్డు. ఫోన్ : 181

మద్రాసు ప్రతి నెల 14, 15 తేదీలలో అందాసదర్ హోటల్, 151, మౌంట్‌రోడ్డు ఫోన్ : 86923.

యండమీరిని కలుసుకొని సలహాపొందండి ఉ॥ 7-30 నుండి మ॥ 12-30 వరకు సా॥4 నుండి రా॥7-30గం॥ వరకుసంప్రదించండి వారువేళకు సరిగా హాజరయేందుకు విమానంలో ప్రయాణం చేస్తారు.

## నవరత్న కల్ప

### సేవించండి.

ఇదివఱజుము, కెంపుము, ముత్యముము మున్నగు నవరత్నముల మిశ్రమము నరముల బలహీనత, జీర్ణ సంబంధమైన వ్యాధులు, పిప్పుల, దోదకాలు, తెల్లకుష్ఠు మూలవ్యాధి, ఉబ్బసం వగైరాలకు అమోఘ నివారణి.

తిరిగి ఆరోగ్యమును చేకూర్చు ఆదర్శప్రాయమైన ఔషధంఇదియొక్కటే హైదరాబాదు, బెంగుళూరు, మైసూరు, కోయంబత్తూరు, సేలం, తిరుచనాపల్లి, తంజావూరు, మధుర, తిరునల్వేలి, తిరువేంద్రం, కొట్టాయం, ఎర్నాకులం అండ్ పాండిచ్చేరి క్యాంపుల అడ్రసులకు

ఉచిత కరపత్రాలకు వ్రాయండి.

NAVRATNA KALPA PHARMACY.
Jullundurcity (India)
Grams: Navratna

## ఐ. రా. స. శాఖచే చైనా నుండి భోగట్టా

### సేకరణ

### తనకు ఆక్షేపణలేదని హామ్మర్‌స్కీల్డ్ ప్రకటన

న్యూయార్క్, జనవరి 10

తవశుపసంఘాల్లో ఒకదానికి సంబంధించిన కార్యకలాపాల్లో ఐ. రా. స. తోలిసారిగా చైనా ప్రజారిపబ్లిక్‌నుండి కూడా భోగట్టాను సేకరించేందుకు పూనుకోవచ్చునని తెలుస్తోంది.

విదేశీవిమానంలో మైకారిటీజాతుల పట్ల వివక్షణను గురించి ఇప చంతోని అన్నిదేశాలనుండి భోగట్టా సేకరించేందుకు మానవహక్కుల ఉపసంఘంతో అందుకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్ణయించింది. ఐ. రా. స. సభ్యులయిన దేశాలనుండి మాత్రమే కాకుండా, ఇతర దేశాలనుండి కూడా ఈ భోగట్టాను తీసుకోవాలనీ, అప్పుడే ప్రపంచ అంతటి నుండి భోగట్టా తీసుకున్నట్లు అవుతుందనీ ఉపసంఘం సమావేశంలో భారత ప్రతినిధి డాక్టర్ వీ. కృష్ణస్వామి ప్రతిపాదించారు.

ఈ రాత్రి ఉపసంఘం తిరిగి సమావేశ మయిన్నప్పుడు వి. రా. స ప్రధాన కార్యదర్శి తిరువు ఆ సమావేశంలో పాల్గొనే ప్రతినిధులకు ఒక ప్రకటన జారీచేస్తారు.

విద్యావిమయంలో మైనారిటీజాతుల పట్ల వివక్షణను గురించి ఇప చంతోని అన్నిదేశాలనుండి భోగట్టా సేకరించేందుకు మానవహక్కుల ఉపసంఘంతో అందుకు సంబంధించిన కార్యక్రమాన్ని నిర్ణయించింది. ఐ. రా. స. సభ్యులయిన దేశాలనుండి మాత్రమే కాకుండా, ఇతర దేశాలనుండి కూడా ఈ భోగట్టాను తీసుకోవాలనీ, అప్పుడే ప్రపంచ అంతటి నుండి భోగట్టా తీసుకున్నట్లు అవుతుందనీ ఉపసంఘం సమావేశంలో భారత ప్రతినిధి డాక్టర్ వీ. కృష్ణస్వామి ప్రతిపాదించారు.

ఈ రాత్రి ఉపసంఘం తిరిగి సమావేశ మయిన్నప్పుడు వి. రా. స ప్రధాన కార్యదర్శి తిరువు ఆ సమావేశంలో పాల్గొనే ప్రతినిధులకు ఒక ప్రకటన జారీచేశారు. ఆప్ఘనిస్తాన్ రాజధాని కాబూల్‌లో ఆప్ఘన్ విదేశాంగ మంత్రిని ఓ సందర్భంలో కలుసుకున్నప్పుడు, ఉభయదేశాలమధ్య పప్పుతం తీవ్ర పరిస్థితులు ఏర్పడి ఉన్నట్లుగుర్తు విచారం తెలిపి, ఉభయ రాజ్యాల అధిపతుల కలయిక ఏర్పడి ఆ పరిస్థితులు బాగుపడగలవని అన్నాము. అతివాతి, పాక్ ప్రధాని జవహర్‌లాల్ ఆహ్వానించేందుకు తాను సిద్ధమే అని ఆప్ఘనరాజు తెలిపిన విషయం పాఠకులకు తెలిసినదే.

# పాక్-ఆఫ్గన్ విషమ పరిస్థితులు

## కాబూల్లోని పాక్ ప్రతినిధితో ఇస్కందర్ మీర్జా చర్చలు

కరాచీ, జనవరి 10

కాబూల్లోని పాక్ రాయబార ప్రతినిధి అక్తర్‌ముహాల్‌ని నిన్న పాక్ గవర్నరు జనరల్ ఇస్కందర్ మీర్జాను కలుసుకొని మాట్లాడారు. ఆఫ్గన్ రాజు జహీర్‌షా, ఇస్కందర్ మీర్జాలు కలుసుకోవడం గురించే ఈ సంభాషణలు సాగి ఉంటాయని అనుకొంటున్నారు.

విదేశీ వ్యవహారాలమంత్రి ఇటీవల ఆఫ్గన్ రాజధాని కాబూల్లో ఆఫ్గన్ విదేశాంగ మంత్రిని ఓ సందర్భంలో కలుసుకున్నప్పుడు, ఉభయదేశాలమధ్య పప్పుతం తీవ్ర పరిస్థితులు ఏర్పడి ఉన్నట్లుగుర్తు విచారం తెలిపి, ఉభయ రాజ్యాల అధిపతుల కలయిక ఏర్పడి ఆ పరిస్థితులు బాగుపడగలవని అన్నాము. అతివాతి, పాక్ ప్రధాని జవహర్‌లాల్ ఆహ్వానించేందుకు తాను సిద్ధమే అని ఆప్ఘనరాజు తెలిపిన విషయం పాఠకులకు తెలిసినదే.


ప్రచురణకర్త:— కాట్రగడ్డ నాగభూషణరావు—ముద్రణ : స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, లక్ష్మీపురం పేట, విజయవాడ. సంపాదకవర్గం:— మోటూరు హనుమంతరావు, [illegible] కంఠంనేని సత్యనారాయణ, కాట్రగడ్డ నాగభూషణరావు.